# పకడ్బందీగా స్వచ్ఛదనం-పచ్చదనం

- రేపటి నుంచి తొమ్మిదో తేదీ వరకు ఊరూరా కార్యక్రమాలు
- గ్రామస్తులకు అవగాహన కల్పించాలి
- పంచాయతీ కార్యదర్శులకు దిశానిర్దేశం

పరిగి, ఆగస్టు 3: ఈనెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహించే స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీఆర్డీవో శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం పరిగిలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఇందులో భాగంగా నీటి ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ చేయాలన్నారు. వీధులను, మురికికాలువలను శుభ్రం చేయడంతోపాటు దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. మొక్కలు నాటడంతోపాటు ప్లాస్టిక్ వాడకం తగ్గించేందుకు ప్రజల భాగస్వామ్యంతో విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్‌రెడ్డి, తహసీల్దార్ ఆనంద్‌రావు, ఎంపీవో దయానంద్, గ్రామపంచాయతీల ప్రత్యేకాధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

**బంట్వారం :** స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి కమలాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీ అధికారులు కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా కృషి చేయాలన్నారు ప్రతి పంచాయతీలో కార్యదర్శి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేలా తగిన ఏర్పాటు చేయాలని చెప్పారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు ఎంపీవో నాగరాజు ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

**బషీరాబాద్:** స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల స్థాయి అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులు మహిళా సంఘాల సభ్యులు యువకులను సభ్యులుగా చేసి క్షేత్రస్థాయిలో కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కలిగేలా ర్యాలీలు నిర్వహించాలన్నారు. విద్యాసంస్థలు ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ స్థలాల్లో విరివిగా మొక్కలు నాటాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలను తెలియజేసే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. మరుగుదొడ్లు లేని ఇల్లు గుర్తించి నిర్మాణానికి 15 రోజుల్లో అనుమతులు ఇవ్వాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్, ఎంపీడీవో యాదయ్య, ఏవో సూర్య ప్రకాశ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



పెద్దేముల్ : సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మండల స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ



బొంరాస్‌పేట: సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి రాంరెడ్డి

**పెద్దేముల్:** స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్దేముల్ మండల స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ సీసీలు, టీఏలు, స్పెషల్ ఆఫీసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు మండలంలోని 37 గ్రామ పంచాయతీలలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం లో భాగంగా ప్రతి రోజు పారిశుధ్య పనులు చేయించాలని అన్నారు. విధుల్లో ఎవరు నిర్లక్ష్యంగా ఉండరాదన్నారు. అందరు గ్రామస్థాయి అధికారుల సమన్వయంతో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల ఎంపీడీవో జర్నప్ప, ఎంపీవో రతన్ సింగ్, తహసీల్దార్ కిషన్, సీడీపీవో లక్ష్మి, ఎపీఎం బాలయ్య, ఏపీవో నర్సింహులు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

**బంట్వారం(కోట్‌పల్లి) :** ఈ నెల ఐదు నుంచి గ్రామాల్లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి సీపీవో అశోక్ పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, మండల స్థాయి అధికారులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో పచ్చదనం, పరిశుభ్రత కనిపించాలన్నారు. ఇందుకు కార్యదర్శులు నిరంతరంగా పని చేయాలని చెప్పారు. అదే విధంగా గ్రామస్తులకు సైతం అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జీ ఎంపీడీవో డానియల్, ఏఈ వేణుమాధవ్, ఏవో పాండురంగాచారి, ఇతర ఏపీవో, ఏపీఎం, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

**బొంరాస్‌పేట:** ఈ నెల 5వ తేదీ నుంచి ఐదు రోజులపాటు నిర్వహించే స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి రాంరెడ్డి అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంపై శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమం ముగిసే వరకు అధికారులు ఎవరూ సెలవులు పెట్టరాదని, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లోనే ఉండి రోజూ వారిగా చేపట్టే కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. శిథిలావస్థకు చేరిన ఇళ్లను గుర్తించి అధికారులకు నివేదిక పంపించాలన్నారు. ప్రజలను భాగస్వాములను చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాంరెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకన్‌గౌడ్, ఎంపీవో మహేష్‌కుమార్ ల్గొన్నారు.

**కులకచర్ల:** స్వచ్ఛదనం..పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు సిద్ధం కావాలని కులకచర్ల ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. శనివారం కులకచర్ల మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిసరాలతో పాటు, గ్రామంలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ఈ విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామంలో అన్ని శాఖలు సమిష్టిగా కలిసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు. వనమహోత్సవం సందర్భంగా ప్రతి ఇంటికీ ఐదు మొక్కలు నాటాలని, దీనికిగాను గ్రామంలో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి రోజు వివిధ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో కులకచర్ల ఎంఈవో అబీబ్‌హైమద్, ఎంపీవో కరీమ్, ఏపీఎం శోభ, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



కులకచర్ల: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రామకృష్ణ

## మండల అభివృద్ధికి సీఎం కృషి చేయాలి

### కడా ప్రత్యేకాధికారికి దుద్యాల బీఆర్ఎస్ నేతల వినతి



కడా ప్రత్యేకాధికారికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బొంరాస్‌పేట, ఆగస్టు 3 : దుద్యాల మండల అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేయాలని తాలుకా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మడిగె శ్రీనివాస్, దుద్యాల గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్యాసం వెంకటయ్య, నాయకులు బసప్ప శనివారం కొడంగల్‌లో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మండల కార్యాలయం, పోలీస్ స్టేషన్, పీహెచ్‌సీ, పశు వైద్యశాల, గ్రంథాలయం, ఎస్‌బీఐ ఏర్పాటుతో పాటు ఆయుర్వేదిక్ దవాఖానాకు, అంగన్ వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు, మినీ స్టేడియం, మురుగు కాల్వలు నిర్మించాలని, దుద్యాల గ్రామ ఆవాస తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని, మండల మహిళా సమాఖ్య భవనం నిర్మించాలని, స్మశాన వాటికలకు భూమి కేటాయించాలని, అసంపూర్తిగా ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాల భవన నిర్మాణం పూర్తి చేయాలని వారు వినతిపత్రం అందజేశారు.

## విద్యార్థులకు స్టీల్ గ్లాసులు పంపిణీ



స్టీల్ గ్లాసులు పంపిణీ చేస్తున్న రవీందర్‌గౌడ్, జీహెచ్ఎం, ఉపాధ్యాయులు.

బొంరాస్‌పేట, ఆగస్టు 3 : తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్ తన కుమార్తె రిషితాశ్రీ పుట్టిన రోజు సందర్భంగా శనివారం దుద్యాల మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో రాగిజావ తాగడానికి 250 మంది విద్యార్థులకు స్టీల్ గ్లాసులను పంపిణీ చేశారు. ప్రభుత్వం విద్యార్థులకు పోషక విలువలు అందించడానికి అమలు చేస్తున్న రాగి జావను ప్రతిరోజూ తాగాలని ఆయన సూచించారు. రవీందర్‌గౌడ్‌ను జీహెచ్ఎం విజయ రామారావు, ఉపాధ్యాయులు సుధాకర్‌రావు, అభయకుమార్, శ్రీనివాస్, రాములు, రవి, వహీద్, సాలీబాయి, నవీన తదితరులు అభినందించారు.

## పంటలు బాగా పండాలని పూజలు



మర్పల్లి, ఆగస్టు 3 : మండల కేంద్రంలోని వేంకటేశ్వర గుట్టపై ఉన్న ఆలయం వద్ద శనివారం గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఉదయం నుంచి భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి సంవత్సరం పూజలు నిర్వహించడం జరుగుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు.

## వికారాబాద్ అభివృద్ధే లక్ష్యంగా ఎజెండా



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల

వికారాబాద్ ఆగస్టు 3. వికారాబాద్ మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల తెలిపారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో సాధారణ సమావేశం నిర్వహించారు. అనంతరం చైర్ పర్సన్ తన చాంబర్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 41 అంశాలతో కూడిన ఎజెండాను కౌన్సిలర్లు అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారన్నారు. వార్డులలోని అభివృద్ధి, పారిశుధ్యం, వీధి కుక్కల బెడద, వీధి దీపాలు వంటి సమస్యలపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు . స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్ సహకారంతో వికారాబాద్ మున్సిపల్ ను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఈనెల ఐదు నుంచి తొమ్మిదో తేదీ వరకు ప్రతిరోజు ఒక కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శంషాద్ బేగం, కమిషనర్ జాకీర్ అహ్మద్, కౌన్సిలర్లు సుధాకర్ రెడ్డి, నవీన్ కృష్ణ, గాయత్రి, గోపాల్, అనంత రెడ్డి, సురేశ్, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 190 మందికి ఉచిత వైద్య పరీక్షలు



మర్పల్లి, ఆగస్టు 3 : మర్పల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వికారాబాద్ లోని మా శారద హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 190 మందికి బీపీ, షుగర్, కీళ్లనొప్పులు, గ్యాస్ ప్రాబ్లమ్, ఈసీజీ తదితర వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రాజశేఖర్, రాజేశ్వరి, గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మికాంత్, మల్లేశ్‌యాదవ్, శ్రీకాంత్, మధుకర్, వినోద్ స్వామి, వడ్ల వెంకటేశం, సంగమేశ్ తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకుల నియామకం కోసం

## దరఖాస్తుల ఆహ్వానం

వికారాబాద్, ఆగస్టు 3: జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో గెస్ట్ అధ్యాపకుల నియామకం కోసం అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్. శంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులు సం బంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి కనీసం 50 శాతం మార్కులు సాధించిన వారై ఉండాలన్నారు. అభ్యర్థుల ఎంపికను కలెక్టర్ చైర్మన్‌గా గల కమిటీ పర్యవేక్షిస్తుందని, పోస్ట్ గ్రాడ్యుయేషన్ సబ్జెక్టులో సాధించిన మెరిట్ ఆధారం గా ఎంపిక జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల తాండూరు లో ఫిజిక్స్ ఉర్దూ మీడియం, కంప్యూటర్ సైన్స్ (ఒకేషనల్) అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల పెద్దేముల్ లో కెమిస్ట్రీ తెలుగు మీడియం పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. జిల్లా పరిషత్ బాయ్స్ ఉన్నత పాఠశాల ప్రాంగణం లో గల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధి కారి కార్యాలయంలో ఈనెల 5 నుండి 7 వ తేదీ వరకు ఉదయం 10.30 నుండి 4 గంటల వర కు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలి పారు. ఇతర వివరాలకు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు

## ఘనంగా వీడ్కోలు..

తాండూర్ రూరల్, ఆగస్టు 3 తాండూరు సబ్ డివిజన్ లో డీఈగా విధులు నిర్వహించిన వెంకట్రావు పదవీ విరమణ పొందారు. శనివారం తాండూరు లో పదవీ విరమణ పొందిన వెంకట్రావ్ దంపతులను అధికారులు కాంట్రాక్టర్లు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎలమకన్య పీఏసీఎస్ చైర్మన్ రవీందర్ గౌడ్, వికారాబాద్ ఈ ఈ ఉమేశ్ మాజీ జడ్పీటీసీ ధారా సింగ్, ఏ ఈ సంతోశ్ పలువురు అధికారులు కాంట్రాక్టర్లు తదితరులు ఉన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు..



అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ టీచర్

వికారాబాద్ ఆగస్టు 3 వికారాబాద్ మండల పరిధిలోని ద్యాచారం గ్రామ అంగన్‌వాడీ సెంటర్‌లో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. బిడ్డకి పుట్టిన గంట లోపల తల్లిపాలు ఇస్తే మొదటి టీకా కన్నా ఎక్కువ బలంగా ఉంటారని, బిడ్డకి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని అంగన్‌వాడీ టీచర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గర్భిణులు సంధ్యారాణి, కృష్ణవేణి బాలింతలు నవనీత, మహేశ్వరి సీహెహెచ్ సునీత, అంగన్‌వాడీ టీచర్ యాదమ్మ, ఆయా పద్మమ్మ , ఆశ వర్కర్ సునీత తదితరులు పాల్గొన్నారు.



బుగ్గపూర్ గ్రామంలో అంగన్ వాడి కేంద్రంలో మాట్లాడుతున్న ధనలక్ష్మి

బంట్వారం(కోట్ పల్లి) ఆగస్టు 3 :: తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని, పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తప్పనిసరిగా పట్టాలని ఐసీడీఎస్ మండల సూపర్వైజర్ ధనలక్ష్మి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని బుగ్గాపూర్ గ్రామంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన అరగంటలోపు ముర్రు పాలు పట్టించాలన్నారు. వీటిలో అనేక ఔషధ గుణాలు ఉంటాయన్నారు. బిడ్డకు ఆరు నెలలు నిండిన తర్వాత అదనపు ఆహారంతో పాటు రెండు సంవత్సరాలు నిండే వరకు తల్లిపాలు పట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సుమిత్ర, శోభ పాల్గొన్నారు.

## నూతన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గా రిచర్డ్ సైమన్ బాధ్యతలు

పెద్దేముల్ ఆగస్టు 3 : మండల నూతన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గా ఎం.రిచర్డ్ సైమన్ శనివారం నియామకమయ్యారు.ఈ మేరకు శనివారం తహసీల్దార్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు.గతంలో చాంద్రాయణగుట్ట నియోజకవర్గం బండ్లగూడ తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గా పనిచేసి సాధారణ బదిలీల్లో భాగంగా పెద్దేముల్ మండల తహసీల్దార్ కార్యాలయానికి బదిలీ పై వచ్చారు.

### మర్పల్లి నూతన తహసీల్దార్‌గా..

మర్పల్లి, ఆగస్టు 3 : మర్పల్లి నూతన తహసీల్దార్ గా మునిరోద్దీన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచే స్తున్న తహసీల్దార్ గణేశ్ వికారాబాద్ కు బదిలీపై వెళ్లగా యాలాల్ లో విధులు నిర్వ హిస్తున్న మునిరోద్దీన్ మర్పల్లి కి బదిలీపై వచ్చారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాథియన్ 50% EC, పైరిత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc.
మునిసిల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును.
డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

WANTED
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-AII

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PUBLIC NOTICE

The Public in general are hereby informed that our clients Smt. kaveti Sirisha,Wlo. K.Venkata Ramana and Sri. Kaveti Venkata Ramana, S/o. Kaveti Naga Bhushanam are entered into an Agreement of Sale to purchase the Plots from its lawfull Owner Sri G. Anil Kumar Goud, S/o. D. Dhananjaya Goud, Occ: Business. R/o. H.No. 2-10,Thorrur Village Abdullapurmet Mandal, R.R.District. All that Plot Nos. 74 Middle & 74 Eastern Part, Totally admeasuring 400 Sq Yds or 334.46 Sq. Meters, in Survey No. 55 situated at ADI SHAKTHI NAGAR-II, Majeedpur Village and Grampanchayat, Abdullapurment (M) R.R. District, and paid substantial amount as earnest money.

If any person/s have got any right/title, interest or objection in and over the sale of the Schedule Property by the above said persons, may contact the undersigned within **7 (Seven)** days from the date of this notice along with all the original documents in support of their claim/s. The Claims and objections after stipulated period shall not be entertained and presumed that there are no claims or interest adverse to the above said person/s title and my client will proceed with the transaction.

**Sd/- VINAY KISHORE YADAV,**
Advocate, # 17-2-314/1/6/A,
Hanuman Road,Poola THota
Madannapet, Hyderabad.
Cell: 9246541146

## గ్రామ సభలతోనే ప్రగతి పథం



దోమ గ్రామ సభలో మాట్లాడుతున్న కార్యదర్శి చంద్రశేఖర్

దోమ,ఆగస్టు 3: గ్రామ సభలే గ్రామ అవసరాలు నిర్ణయించి అభివృద్ధి పథంలో నడుపుతాయని పంచాయితీ కార్యదర్శి చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి అన్నారు. శనివారం గ్రామ పంచాయితీ భవనంలో గ్రామ పెద్దలతో కలిసి పంచాయితీ కార్యదర్శి చంద్రశేఖర్ గ్రామ సభను ఏర్పాటు చేశారు. గ్రామంలో చెత్త సేకరణ విధిగా చేయాలని తెలిపారు. వీధి కుక్కల బెడద ఎక్కువైందని, వాటి నిర్మూలనకు స్వచ్ఛందంగా నిధులను సేకరించే విధంగా కార్యాచరణ చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి విజయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ, మహిళా భవనాల నిర్మాణానికి గ్రామ కంఠ భూములను పరిశీలించి నిర్మాణాలను చేపట్టాలని గ్రామ యువకుడు రమేష్‌గౌడ్ సూచించారు. పంచాయితీకి వచ్చే ఆదాయంతో పారిశుధ్య నిర్వాహకుల వేతనాలు, వీధి దీపాలు, పారిశుధ్యం తదితర కార్యక్రమాలకు వాడు కోవాలని పలువురు సూచనలు చేశారు.

## రూ. 45,000 నగదు చోరీ

ధారూరు, ఆగస్టు 3: నిద్రిస్తున్న సమయంలో రూ. 45000 తీసుకొని పారిపోయిన ఘటన ధారూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. శనివారం ధారూరు పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పాల్య సాయికిరణ్ మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకు ఎదురుగా ఉన్న పెట్రోల్ బంక్ లో క్యాషియర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం రాత్రి 12 గంటల సమయంలో పని ముగించుకొని అక్కడే ఉన్న రూమ్‌లో హెల్పర్ పోగుల శ్రీశైలంతో కలిసి నిద్రపోయారు. రెండు గంటల తర్వాత రూమ్ తలుపు ఎవరో తడుతున్నట్టుగా వినిపించడంతో చూసేసరికి ఇద్దరు వ్యక్తులు డోరు బయట నిలబడి ఉన్నారు. ఎవరు మీరు అని అడిగేలోపు, ఇద్దరినీ నెట్టివేసి తన జేబు నుంచి పడిపోయిన రూ. 45 వేలను నగదును తీసుకొని వెళ్లిపోయారు. వెంబడించగా అప్పటికే అక్కడ ఆగి ఉన్నకారులో ఎక్కి పారిపోయారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దారూర్ పోలీసులు తెలిపారు.

## బాలుడిని పనిలో పెట్టుకున్న యజమానిపై కేసు

మర్పల్లి, ఆగస్టు 3 :బాలుడిని పనిలో పెట్టుకున్న యజమానిపై కేసు నమోదు చేసి నట్లు ఎస్సై సురేశ్ తెలిపారు. శనివారం మర్పల్లి మండల కేంద్రంలోని ఓ బేకరిలో పనిచేస్తున్న బాల కార్మికుడిని గుర్తించి వివరాలు అడుగగా ఉత్తరప్రదేశ్ కు చెందిన సమీమ్ ను రెండు నెలల నుంచి రూ.4 వేల 500లవేతనానికి పనిచేస్తున్నాడు. విషయాన్ని చైల్డ్ లైన్, చైల్డ్ హెల్ప్ లైన్ కు సమాచారం అందించి ఆ బాలుడిని వారికి అప్పజెప్పి బేకరీ యజమాని పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి
తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962